# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాచలం, జూన్ 11 (ప్రజాజ్యోతి):** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు .బుధవారం ఆయన భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు , సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 12 | జూన్ | 2025 ◆ పేజీలు : 3







- చిన్నారులు పనుల్లో కాదు... బడుల్లో ఉండాలి
- బాల్యాన్ని బందీ చేయటం అనాగరిక చర్య
- బాలకార్మిక వ్యవస్థలో మగ్గిపోతున్న బాల్యం
- పిల్లల తాత్కాలిక సంపాదన, ప్రయోజనాలు ఆశించకూడదు
- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి స్థిరమైన దీర్ఘకాలిక కృషి అవసరం
- నేడు బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం

# బలవుతున్న బాల్యం..?

2 లో..

తల్లిదండ్రుల పేదరికం నిరక్షరాస్యత వలన నేటికీ ఎందరో బాలలు బాల కార్మికులుగా జీవిస్తున్నారు. కుటుంబ అవసరాల కోసమో అదనపు ఆదాయం కోసం పేద కుటుంబాలలోని పిల్లలను పనుల్లోకి పంపించి, చదువుకోవాలని చిన్నారుల తపనను కొందరు తల్లిదండ్రులు అర్థం చేసుకునే స్థితిలో లేరు. బాలకార్మిక వ్యవస్థకు అసలు కారణం పేదరికమే. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా అనేక సర్వేల ద్వారా తేల్చిన విషయాలివే. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా తల్లిదండ్రుల పేదరికం పిల్లలకు శాపంగా మారుతోంది.

◆ అశ్వారావుపేట, ప్రజాజ్యోతి

## భద్రాద్రి రామయ్యకు వైభవంగా జ్యేష్ఠాభిషేకం



**భద్రాచలం కల్చరల్ , జూన్ 11(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవమూర్తులకు బుధవారం జ్యేష్టాభిషేకం కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. పవిత్ర గోదాఆవరి నుంచి తీర్థబిందెతో నదీజలాన్ని తీసుకువచ్చి యాగశాల వద్ద ఉత్సవానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి 84 వెండి కలశాల్లో

మిగతా 2 లో...



- 20 మావోయిస్టు ప్రభావిత గ్రామాలకు మినీ రైస్ మిల్లుల అందజేత
- ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలను అందించటమే మా లక్ష్యం
- ఎస్పీ రోహిత్ రాజు

# పోలీసుల సేవలు బేస్

**చర్ల, జూన్11, ప్రజాజ్యోతి:** జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామాలైన 20 గ్రామాలకు పోలీస్ శాఖ వారు మినీ రైస్ మిల్లులను అందజేశారు. రాళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ సుమారుగా 50 లక్షల రూపాయల వ్యయంతో 20 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మినీ రైస్ మిల్లు కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుతో కలిపి ఒక్కో యూనిట్ విలువ 2,50,000/- రూపాయల ఖర్చుతో 20 గ్రామాలలో 20 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. నిషేధిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ

మిగతా 2 లో...

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు స్వప్న,రామకృష్ణ,శ్యామ్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు వైభవంగా జ్యేష్ఠాభిషేకం

(మొదటి పేజీ తరువాయి...)

వివిధ నదీజలాలు, సముద్ర జలాలు, పాలు, తేనె, నెయ్యి పంచామృతాలు, పంచోదకములు, హరిద్రా చూర్ణములు నింపి కలశ ఆవాహనం నిర్వహించారు. అనంతరం బేడా మండపంలోని సీతాలక్ష్మణ సమేత శ్రీరామ చంద్రస్వామి వారికి విశేష అభిషేకం నిర్వహించారు. వివిధ జలాలతో అభిషేకం చేస్తూ స్వామివారికి సాంబ్రాణిదూపం, మంగళహారతులు, ఫల ప్రసాద నివేదన సమర్పించారు. ఆలయ వేదపండితులు వేదమంత్రాలు పఠిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ ఆలయ అర్చకులు సీతా రాములుకు అభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతలు, ఆలయ ఈవో రమాదేవి, అధికారులు, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు బేస్



(మొదటి పేజీ తరువాయి...)

ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలతో పాటు మౌళిక సదుపాయాలను కూడా అందించటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తమ తమ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని, అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఏజెన్సీ గ్రామాలలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. రాళ్లపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో సెయిలింగ్ క్రీడలో పాల్గొన్న ఆడమయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అడమయ్యను ఎస్పీ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అలాంటి అసాంఘిక శక్తులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసు శాఖ ఆదివాసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని, లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు పార్టీలో పనిచేసే సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. రాళ్లపురం గ్రామం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న పొడియం లక్ష్మి కుటుంబాన్ని సందర్శించి, ఆమె కుటుంబ సభ్యులకు దుస్తులను అందజేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, చర్ల సీఐ రాజువర్మ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ, సిబ్బంది పాల్గొన్నారు.

# బలవుతున్న బాల్యం..

**అ శ్వారావుపేట , జూన్1 1 , ప్రజాజ్యోతి:** బాల్యాన్ని ఇబ్బంది పెట్టే రీతిలో పిల్లలతో పని చేయించడం వారి శారీరక, మానసిక ,సామాజిక అభివృద్ధికి అవరోధమే అక్షరాస్యత వినోదాన్ని పొందే అవకాశం లేకుండా చేసే పనిని ...స్థితిని బాల కార్మిక వ్యవస్థ.. బాలలంటే ఐదవ సంవత్సరం నుంచి 14 సంవత్సరాల వయసు గలవారు. తల్లిదండ్రుల పేదరికం నిరక్షరాస్యత వలన నేటికీ ఎందరో బాలలు బాల కార్మికులుగా జీవిస్తున్నారు. కుటుంబ అవసరాల కోసమో అదనపు ఆదాయం కోసం పేద కుటుంబాలలోని పిల్లలను పనుల్లోకి పంపించి, చదువుకోవాలని చిన్నారుల తపనను కొందరు తల్లిదండ్రులు అర్థం చేసుకునే స్థితిలో లేరు. బాలకార్మిక వ్యవస్థకు అసలు కారణం పేదరికమే. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా అనేక సర్వేల ద్వారా తేల్చిన విషయాలివే. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా తల్లిదండ్రుల పేదరికం పిల్లలకు శాపంగా మారుతోంది. చిన్నారులు చదువుకోవాల్సిన వయస్సులో కుటుంబ అవసరల కోసం పనిచేయాల్సిన పరిస్థితి వస్తుంది. వ్యవసాయంలోనూ, చేతివృత్తుల పనుల్లో తల్లిదండ్రులకు సాయంగా వెళ్ళేవారు కొందరైతే, కర్మాగారాల్లో, దుకాణాల్లో, ఇతర పనుల్లోకి వెళ్ళి తల్లిదండ్రులకు ఆర్థిక సాయాన్ని అందించేవారు మరికొందరు. తల్లిదండ్రుల అవగాహనా రాహిత్యంతో పాటు చట్టాలు సరిగా అమలు కావడం లేదనే వాదన కూడా మరో వైపు వినిపిస్తోంది. తల్లిదండ్రులు పిల్లల తాత్కాలిక సంపాదన ఆశించడం వలన, కొందరు చిన్నారులు చదువుకోవాలన్న ఆలోచనను కూడా విరమించుకుంటున్నారు. అలాంటి వారు తాత్కాలిక ప్రయోజనం ఆశించకూడదు. చదువుకోవాలని పిల్లలను వాళ్ల తల్లిదండ్రులు ప్రోత్సహించిన నాడే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనవుతుంది.

### బాల కార్మిక వ్యవస్థను నిర్మూలన కోసం చేపట్టాల్సినవి

బాలకార్మిక వ్యవస్థపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.ఎదుటి వారికీ అవగాహన కల్పిస్తూ సమాజంలో మార్పు తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరూ ఎంతో కొంత కృషిచేయాలి. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు వారి కార్యకలాపాల్లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనను ఒక భాగంగా చేస్తూ,సమస్య తీవ్రతను తెలియజేసే కార్యక్రమాలు నిర్వహించాలి. మన ఇళ్లల్లో పిల్లలు పనిచేయకుండా, ఉపాధి చూపించే వారికి పిల్లలకు పనులు ఇవ్వొద్దని తెలియజేయాలి. మన చుట్టూ ఉండే చిన్నారులు పాఠశాలలకు వెళ్లేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి.

## 14 ఏళ్లలోపు పిల్లలను పనులలో పెట్టుకోకూడదు....

- పింగళి నాగరాజు... సర్కిల్ ఇన్స్పెక్టర్ అశ్వారావుపేట



బాలలను కార్మికులుగా మారిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, 14 సంవత్సరాల లోపు చిన్నారులతో వేతనం నిర్దేశించే పనులు చేయించకూడదు తల్లిదండ్రులకు అవసరమైన ఆసరా కోసమని, చిన్నారులు బాల కార్మికులుగా మారుతున్నారు.. ఇది సరైన నిర్ణయం కాదు చిన్నారులు మంచి విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో వారు ఉన్నత స్థితికి చేరుతారు. తల్లిదండ్రులు కూడా చిన్నారులు చదువు మీద దృష్టినిలిపే విధంగా చూడవలసిన అవసరం ఉంది. తాత్కాలిక అవసరాల కోసం చిన్నారుల భవిష్యత్తును పణంగా పెట్టకూడదు.14ఏళ్లలోపు బాలలను కార్మికులుగా మార్చి చట్టానికి వ్యతిరేకంగా పనులు చేపిస్తే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయని, జైలు శిక్షలతో పాటు జరిమాణాలు విధించే అవకాశం ఉంది.

### చిన్నారులకు సామాజిక రక్షణ అందించాలి..

పేదరికం, నిరక్షరాస్యత కారణంగా చాలా మంది చిన్నారులు చదువుకు దూరమవుతున్నారు.ఆర్థిక పరిస్థితులు బాగాలేవని పిల్లల్ని కూలీ పనులకు తీసుకెళ్తున్నారు తల్లిదండ్రులు. ఇది చాలా చోట్ల చూస్తున్నదే. చిన్నారులతో పని చేయించటం నేరం అని తెలిసినా ఎవరూ పట్టించుకోవటం లేదు. చట్టాలు కఠినంగా ఉన్నా అన్ని చోట్లా ఇది అమలు కావటం లేదు. ఈ సమస్యను పరిష్కారించాలన్న పిలుపుతో ఏటా జూన్ 12వ తేదీన ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రత్యేక నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 15 కోట్ల మంది పిల్లలు, యుక్త వయస్కులు ప్రమాదకరమైన స్థలాల్లో పని చేస్తున్నట్టు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. వీరందరినీ ఈ వలయం నుంచి బయటపడేయాలన్నదే ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం ప్రధాన ఉద్దేశం. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు "చిన్నారులకు సామాజిక రక్షణ" లక్ష్యంగా ప్రభుత్వాలతో పాటు ప్రతి ఒక్కరు కృషిచేయాల్సిన అవసరం ఉంది.

## పురుషోత్తపట్నంలో ఆలయ భూమిని ఆక్రమించిన ఆక్రమణదారులు

**భద్రాచలం, జూన్ 11,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంకు చెందిన ఏపీలోని ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన ఆలయ భూమిని కొందరు ఆక్రమించారని దేవస్థానం అధికారులు ఆరోపించారు. సర్వేనెంబరు 21లో మూడు సెంట్ల స్థలంలో ఆక్రమణదారులు చుట్టుపక్కల ప్రజలను రెచ్చగొట్టి రాత్రికి రాత్రే రేకులషెడ్లు నిర్మాణం చేపట్టారని ఆలయ అధికారులు తెలిపారు. కోర్టులో దేవస్థానం భూమికి సంబంధించి కేసు నడుస్తుండగా ఆక్రమణదారులు ఇలా ఆక్రమణలకు పాల్పడటం సరికాదని, ఆ నిర్మాణాలను ఆపేందుకు వెళ్లిన దేవస్థానం సిబ్బంది విధులకు ఆటంకం కలిగించి దౌర్జన్యం చేస్తూ దుర్భాషలాడుతూ మా ఇష్టం మీరేం చేసుకుంటారో చేసుకోండంటూ విధులకు ఆటంకం కలిగించారని దేవస్థానం అధికారులు తెలిపారు.

## గిరిజన గ్రామాలకు ఎమ్మెల్యే కోరం కృషితో రోడ్డు మంజూరు



**టేకులపల్లి, జూన్, ప్రజాజ్యోతి:** గిరిజన గ్రామాల సమస్యల పరిష్కారంలో తాను సైతం అంటూ ముందుకు వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మండలంలోని తార్య తండా, తడికలపూడి రహదారి గుంటలమయంగా మారడం గుర్తించి, వర్షాకాలంలో ఇబ్బందులను దృష్టిలో మండల కేంద్రానికి తక్కువ సమయంలో చేరేందుకు సులువుగా ఉండే విధంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య బీటి రోడ్డుకు నిధులు మూంజూరు చేసే విధంగా తన వంతు కృషి చేశారు.ఎమ్మెల్యే కు గిరిజన గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఈ ఈ, డి ఈ, ఏఈ, మండల నాయకులు,కోరం సురేందర్, ఈది గణేష్, బానోత్ రవి,భూక్యా సర్దార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంకామ్ విద్యార్థినికి సత్కారం



**భద్రాచలం టౌన్,జూన్ 11(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2007లో నడపబడుతున్న పీజీ సెంటర్లో 2019-21లో ఎంకామ్ విద్యనభ్యసించిన బానోతు ప్రనూష కాకతీయ విశ్వవిద్యాలయం ప్రకటించిన కాన్వకేషన్లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. దీంతో ఆ విద్యార్థినిని కళాశాల ప్రధానాచార్యులు జానిమిల్టన్ ప్రత్యేకంగా అభినందించి శాలువా, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. పీజీ కళాశాలలో ఉన్న అన్ని సదుపాయాలు సద్వినియోగం చేసుకుని కళాశాల విశ్వవిద్యాలయ స్థాయిలో గుర్తింపును సాధించందని, విద్యార్థులకు పీజీ స్థాయిలో అన్ని వసతులు కల్పిస్తున్న ఏజెన్సీలో అతిపెద్ద కళాశాల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామర్స్ ఇన్చార్జ్ హవీలా, అకడమిక్ కోఆర్డినేటర్ హిమజ, శ్రీను, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**టేకులపల్లి, జూన్ 11,ప్రజాజ్యోతి :** కుటుంబ కలహాలతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన టేకులపల్లి మండలంలోని రాజారామ్ తండలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బానోత్ హతిరామ్ (50) మద్యానికి బానిసై భార్యతో గొడవ పెట్టుకోవడం వల్ల భార్య తన తల్లి గారి ఇంటి వెళ్ళిపోగా, హత్తిరామ్ అత్తగారింటికి వెళ్లి తన భార్యను మన ఇంటికి వెళ్దామని అడగగా ఆమె నిరాకరించడంతో అతని ఇంటికి వచ్చి మద్యం మత్తులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు .బోడు పోలీస్ స్టేషన్ మృతుడి కూతురు వాంకుడోత్ ఉష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. శ్రీకాంత్ తెలిపారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా చండీహోమం





**పాల్వంచ(రూరల్ ), జూన్ 11,ప్రజాజ్యోతి :** ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని పాల్వంచ మండలం లో నికేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు "చండీహోమం" దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించడం జరిగినది,ముందుగా మేళతాళా లతో,వేద మంత్రాలతో అమ్మవారి ఉత్స వ విగ్రహమును దేవాలయం యాగ శాలకు తీసుకొనివచ్చి,మండపారాధ న, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం,చివరస పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది.ఈ హోమంలో 22 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516/ - రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నా రు.అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మ వారి శేష వస్త్రం,ప్రసాదం అందచేసినారు. అనంతరం చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్ర సాద వితరణ గావించడమైనది.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి,పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ధర్మకర్తలు పెండ్లిరామిరెడ్డి,చెవుగాని పాపారావు,చెరుకూరి శేఖర్ బాబు,శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గి రాల సుధాకర్ గార్లు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో బడిబాట ర్యాలీ మొక్కలు నాటిన ఎస్.జి.ఎఫ్



**టేకులపల్లి, జూన్ 11, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన బడిబాటపిలుపులో భాగంగా బుధవారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లిలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటిన ఎస్.జి.ఎఫ్ఈ సందర్భంగా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్ .జి .ఎఫ్) ,ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ బొమ్మనపల్లి, ప్రాథమిక పాఠశాల బొమ్మనపల్లి సంయుక్త భాగస్వామ్యంతో ఈ కార్యక్రము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్(ఏఏపిసి)పొగాకు లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, హెచ్.ఎం.జర్పల పద్మ, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు లోగాని శ్రీనివాస్, మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ కో ఆర్డినేటర్స్ ఎం .జ్యోతిరాణి,నీరజా షారోన్,సరోజ, పార్వతి, గ్రామ పెద్దలు బుర్రధర్మయ్య గౌడ్ , కోటయ్య ,వల్లాల కృష్ణ,రామారావు, వెంకన్న, గుండ్ల నరసయ్య బ్రదర్స్, బీఎస్ఎన్ఎల్ లాలూ, సీ ఆర్పీ అబ్బయ్య, టీచర్ రమేష్,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మ మాట.. అంగన్వాడి బాట షురూ



**టేకులపల్లి, జూన్ 11, ప్రజాజ్యోతి:** మండలం లోని బోడు సెక్టార్ ఒడ్డుగూడెం అంగనవాడి కేంద్రంలో ఏడబ్ల్యుసిలో బడిబాట కార్యక్రమం నిర్వహించి, ఫ్రీ స్కూల్స్ మెటీరియల్స్ అమ్మ మాట – అంగనవాడి బాట సిడిపిఓ మంగతార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తేదీ నుండి 17బడిబాట నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లలను నాలుగు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగనవాడి కేంద్రాలలో జాయినింగ్ చేసుకుంటామని వారు తెలిపారు. ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను గవర్నమెంట్ స్కూల్లో జాయినింగ్ చేస్తామని వారు తెలిపారు.అలాగే తల్లులకు అమ్మ మాట. అంగన్వాడి బాటపై అవగాహన కల్పించారు. అంగనవాడి కేంద్రాలలో నర్సరీ ఎల్కేజీ,యూకేజీ ఇంగ్లీష్ మీడియం వర్క్ బుక్స్ అందుబాటులో ఉన్నాయని ప్రతిరోజు పిల్లలకు టైం టేబుల్ ప్రకారం ప్రీ స్కూలు కార్యక్రమాలు జరుగుతాయని తల్లులకు వివరించారు. కిషోర్ బాలికలకు పల్లి చిక్కి ప్రతిరోజు తీసుకోవాలని తీసుకోవడం వల్ల రక్తహీనత రాకుండా ఉంటుందని అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ కలిద, ఏ డబ్ల్యు టి భద్రమ్మ, సీతా కుమారి, రాధా, మదర్స్,కమిటీ వాళ్లు ,గ్రామ పెద్దలు ,తల్లులు, కిషోర్ బాలికలు ,పిల్లలు హాజరైనారు.

## కేసీఆర్కు మద్ధతుగా కదిలిన బీఆర్ఎస్ నియోజకవర్గ నేతలు



**భద్రాచలం, జూన్ 11,ప్రజాజ్యోతి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కాళే శ్వరం కమీషన్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వ పోకడలపై కేసీఆర్ కు మద్ద తుగా భద్రాచలం నియోజకవర్గ నాయకులు తరలివెళ్లారు. బుధ వారం కాళేశ్వరం కమీషన్ కు వెళ్లిన కేసీఆర్ కు మద్ధతుగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం నుంచి రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**టేకులపల్లి,జూన్11,ప్రజాజ్యోతి :** మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటన మండల పరిధిలోని బర్లగూడెం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు బర్లగూడెం గ్రామానికి చెందిన పూనేం జోగయ్య(49)గ్రామంలో వ్యవసాయంపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొన్ని రోజుల క్రితం భార్య, కూతురు చనిపోవడం వలన మనస్థాపానికి గురై మద్యం సేవించి తెలియని పురుగుల మందు మే 31వ తేదీన తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. బోడు పోలీస్ స్టేషన్ లో మృతుడి కొడుకు పూనెం నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.శ్రీకాంత్ తెలిపారు.

## నేడు ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు



**ఇల్లందు, జూన్ 11, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు నేడు మున్సిపల్ పరిధిలోని 24 వార్డులలో ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపనలు చేయనున్నట్లు బుధవారం ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, లబ్ధిదారులు, పార్టీ శ్రేణులు అందుబాటులో ఉండాలని కోరారు.

## అంగన్వాడీలు పసిపిల్లలకు అమ్మ ఒడి వంటిది


- సూపర్వైజర్ చంద్రకళ



**భద్రాచలం టౌన్, జూన్ 11(ప్రజాజ్యోతి) :** మూడేళ్లు నిండిన పసిపిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడిలా పనిచేస్తున్నాయని సూపర్వైజర్ చంద్రకళ అన్నారు. అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం భద్రాచలం పట్టణమ్ లోని జగదీష్ కాలనీ 1, ఆదర్శ నగర్, ఎన్ టీ ఆర్ కాలనీ అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించినటువంటి కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటి కి వెళ్లి మూడేళ్ల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందజేసే సదుపాయాలు సౌకర్యాలు ఆహారం ఆరోగ్యం ప్రాథమిక విద్య అంశాలను వివరించారు. అలాగే దుమ్ముగూడెం ప్రాజెక్ట్ శాంతి నగర్ శాంతి నగర్ కాలనీ లో కూడా ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు జ్యోతి, ప్రమీల, పద్మ, ఝాన్సీ మేరీ, విశాలి స్థానికులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లో విద్యార్థుల నమోదు పెంచడమే లక్ష్యం

- జయశంకర్ బడిబాట రాష్ట్రవ్యాప్తంగా 19 వరకు నిర్వహణ



**టేకులపల్లి,జూన్11, ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో 2025-26 విద్యాసంవత్సరంలో జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రధాన ఉపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12న పాఠశాలల పున:ప్రారంభం అవుతున్నందున పాఠశాలల్లోని తరగతి గదులు, మినరల్ వాటర్ ప్లాంట్,వంట పాత్రలను శుభ్రపరుచుకోవాలని వారు తెలిపారు.అదేరోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారాలను అందించాలి. 13న సామూహిక అక్షరాభ్యాసం బాలల సభను నిర్వహించాలి. 16న ఎఫ్ఎల్ఎన్, లిప్ దినోత్సవం జరపాలి. 17న విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలి. 18న తరగతి గదుల డిజటలీకరణపై అవగాహన, మొక్కల పెంపకంపై ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలి.ఈనెల 19న జయశంకర్ బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించాలి. విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించాలి.